# తలనీలాల అక్రమ విక్రయాలపై చర్యలు చేపట్టాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు




**పర్వతగిరి/మార్చి 3(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో అక్రమంగా తలనీలాలు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానికులు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కి ఫిర్యాదు చేశారు. అక్రమంగా విక్రయించిన తలనీలాలు రికవరీ చేసి, అక్రమానికి పాల్పడ్డ వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ జరిపే విధంగా చర్యలు చేపట్టాలని ఫిర్యాదు ద్వారా పేర్కొన్నారు. వందో రెండు వందలో కాకుండా నేరుగా 60 లక్షల రూపాయల నష్టాన్ని దర్గాకు కల్పించిన వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో జడల కృష్ణ, ఎండి గౌస్ పాషా ఉన్నారు.